




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి :04 సంచిక : 357 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శుక్రవారం జులై 25 2025


# అంచనాలకు మించి రాణించారు:

**- రేవంత్ రెడ్డి-కాంగ్రెస్ నేతలకు రాహుల్ గాంధీ ప్రశంసలు**

**-తెలంగాణ వద్ద ఉన్నంత డేటా మరో రాష్ట్రంలో లేదన్న రాహుల్ గాంధీ**

**-తెలంగాణ కులగణన దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్న రాహుల్ గాంధీ**

**-హిందీ, ప్రాంతీయ భాషలు ముఖ్యం కాదని చెప్పడం లేదన్న కాంగ్రెస్ నేత**



భారతదేశంలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న స్థాయిలో సమగ్రమైన డేటా మరే ఇతర రాష్ట్రానికీ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో కులగణన నిర్వహణకు ఇది మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కులగణనపై ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రజెంటేషన్‌కు రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు.కులగణన నిర్వహణ అంత సులభం కాదని ఆయన అన్నారు. అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఈ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిందని వ్యాఖ్యానించారు. కార్యాలయాలలో కూర్చొని కులగణన చేస్తే సరైన ఫలితాలు రావని ఆయన అన్నారు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారని గుర్తు చేశారు. సరైన డేటా ఉంటే ఏదైనా సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ చేతిలో ఇప్పుడు సరైన డేటా ఉందని రాహుల్ గాంధీ అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సరైన రీతిలో కులగణన చేయదని ఆయన విమర్శించారు. దేశ వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి ఆ పార్టీ ఇష్టపడదని వ్యాఖ్యానించారు. సమాజాన్ని వేగంగా అభివృద్ధి చేసే శక్తి విద్యకు మాత్రమే ఉందని ఆయన అన్నారు. హిందీ, ఇతర ప్రాంతీయ భాషలు ముఖ్యం కాదని తాను చెప్పడం లేదని, కానీ ఆంగ్లం కూడా ముఖ్యమేనని ఆయన అన్నారు. బీజేపీ నేతల పిల్లలు ఏ భాషలో చదువుతున్నారని ఆయన ప్రశ్నించారు

# దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

**-మంగళగిరిలో టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు**

**-ప్రతిఏటా 4 వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ**

**-అధికారులతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష**

దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజీజే) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సీఈవో గణేశ్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4 వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఓ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్ సీ), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ) కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసీసీ ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు. మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1,170మంది యువకులు హాజరుకాగా, 453 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.





# భారతీయులను నియమించుకోవద్దు..

## టెక్ సంస్థలకు ట్రంప్ వార్నింగ్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ సంస్థలకు భారతీయులను నియమించుకోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు. అమెరికన్లపై దృష్టిసారించాలని సూచించారు. లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు నిన్న వాషింగ్టన్ డీసీలో జరిగిన ఏఐ సదస్సులో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా టెక్ కంపెనీల ప్రపంచవాద ధోరణిని ఆయన తీవ్రంగా విమర్శించారు. చాలామంది అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదన్న భావనలో ఉన్నారని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికాలో లభించిన స్వేచ్ఛను వాడుకొని చాలా టెక్ సంస్థలు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయని, తన పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయని హెచ్చరించారు.

“మన దేశంలోని భారీ టెక్ సంస్థలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ.. భారతీయ ఉద్యోగులను నియమించుకొంటూ.. ఐర్లాండ్‌ను అడ్డంపెట్టుకుని తక్కువ లాభాలు చూపుతూ స్వేచ్ఛను అనుభవించాయి. ఆ విషయం మీకు తెలుసు. అమెరికన్ల అవకాశాలను పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యం చేయడం వంటివి జరిగాయి. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశభక్తి అవసరం. ఇక్కడ ఉన్న టెక్ కంపెనీలు అమెరికా కోసమే. దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పని చేయాలి. మీరూ అదే చేయాలి. నేను కోరుకునేది కూడా అదే” అని ట్రంప్ అన్నారు

# అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం...

**- చంద్రబాబు కీలక చర్చలు**

**-సీఎం చంద్రబాబుతో క్యూపిఐఏఐ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ భేటీ**

**-అమరావతిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు**

**-ముందుకువచ్చిన క్యూపీఐఏఐ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా ఏపీ ప్రభుత్వంతో చేయి కలుపుతోంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపీఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది.

ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపీఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

**వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు**

రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరిస్తుందని భావిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ



సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది.

క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగుపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపీఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఈ నెల 26 నుంచి సింగపూర్‌లో సీఎం చంద్రబాబు పర్యటన

**-6 రోజుల పాటు సింగపూర్ లో పర్యటించనున్న చంద్రబాబు**

**-కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు రెండో విదేశీ పర్యటన**

**-బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం... రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు.



పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు.

మొదటి రోజు... సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే ‘తెలుగు డయాస్పోరా’ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఏపీలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సీఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు.

విశాఖ పెట్టుబడుల సదస్సు లక్ష్యంగా... ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమీ కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు.

డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

# పంచాయతీలకు పైసల్లేవ్ !

- 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో తీవ్ర జాప్యం
- వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం
- 7 నెలలైనా విడుదల కాని రూ.1,121 కోట్లు
- ఆందోళన బాటలో సర్పంచులు




అక్షరవిజేత,అమరావతి బ్యూరో :

'స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా మార్చాలి. పంచాయతీలకు నేరుగా నిధులు, స్థానిక సంస్థలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక పటుత్వం అవసరం' ఈ ఏడాది పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని ఒక కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్న అంశాలు.

స్థానిక సంస్థల వాస్తవ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. అధిక సంఖ్యలో పంచాయతీలు తీవ్ర నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాయి. కేంద్రం నుంచి స్థానిక సంస్థల కోసం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. గత ప్రభుత్వం ఇదే పొరపాటు చేసింది. ఆ ప్రభుత్వం తప్పిదాలను ఎత్తిచూపించే కూటమి ప్రభుత్వ పెద్దలు అదే బాటలో నడవడం విమర్శలకు తావిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో (2024-25) రాష్ట్రానికి 15వ ఆర్థిక సంఘం రూ.2,152 కోట్ల నిధులు కేటాయించింది. ఈ మొత్తంలో రూ.2,109 కోట్లను విడుదల చేసింది. 2024 సెప్టెంబరులో మొదటి విడత టైడ్, అన్‌టైడ్ గ్రాంటు మొత్తం రూ.988.76 కోట్లు విడుదల చేయగా, రెండవ విడత డిసెంబరు రెండవ వారంలో రూ.1,121.21 కోట్లు విడుదల చేసింది. నిధులు విడుదలై 7 నెలలైనా రాష్ట్రం స్థానిక సంస్థ లకు బదలాయించలేదు. ఆర్థిక సంఘం నిబంధనల ప్రకారం నిధులు విడుదల చేసిన పది పని దినాల్లో ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం.. స్థానిక సంస్థలకు కేటాయించాల్సి ఉంది. గడువు దాటితే, సాధ్యమైనంత త్వరగా నిధులు విడుదల చేయడంతోపాటు మార్కెట్ అప్పులకు చెల్లిస్తున్న విధంగా వడ్డీని చెల్లించాల్సి ఉంది. అయితే, ప్రభుత్వాలు ఈ నిబంధలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా స్థానిక సంస్థల నిధులు ఇతర అవసరాలకు మళ్లిస్తున్నాయి. అవకాశం ఉన్నప్పుడు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వచ్చినప్పుడు ఈ నిధులను విడుదల చేస్తున్నాయి. కేంద్రం ఆర్థిక సంఘం నిధులను నేరుగా స్థానిక సంస్థలకే విడుదల చేయాలని నిర్ణయించినప్పటికీ అది ఆచరణలో అమలు జరగడం లేదు. స్థానిక సంస్థల్లో అభివృద్ధి, మౌలిక సుదుపాయాల కల్పనకు అన్‌టైడ్ గ్రాంటు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా కోసం టైడ్ గ్రాంటు వినియోగించాల్సి ఉంది. ప్రస్తుతం వర్షకాలం కావడంతో గ్రామాల్లో పారిశుధ్య చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన తరుణంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం గమనార్హం.

**- ఈ ఏడాది నిధులపైనా ప్రభావం**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) 15వ ఆర్థిక సంఘం




రూ.2,099 కోట్లను రాష్ట్రానికి కేటాయించింది. ఈ నిధుల్లో మొదటి విడత సుమారు రూ.980 కోట్లు మరో రెండు నెలల్లో విడుదల కావాల్సి ఉంది. గతేడాది కేటాయించిన నిధులు స్థానిక సంస్థలకు బదలాయించకపోవడంతో కేంద్రానికి యుసిలు సమర్పించడం సాధ్యం కాదు. దీంతో ఈ ఏడాది నిధుల విడుదలను నిలిపివేస్తోంది. కాబట్టి ప్రభుత్వ చర్యల కారణంగా ఈ ఏడాది రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు స్థానిక సంస్థలకు సరైన సమయంలో అందే అవకాశం లేదు.

**- ఆందోళనకు సిద్ధమవుతున్న సర్పంచులు**

రాష్ట్ర ప్రభుత్వం తీరుపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు సంబంధించి గత కొన్ని నెలలుగా సిఎం, డిప్యూటీ సిఎం, పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఎటువంటి ఫలితం లేదని వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన అన్ని జిల్లాల్లో ఈ నెల 21న కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాజధానిలో నిరసనకు సిద్ధం అయ్యేందుకు కార్యాచరణ రూపొందించే పనిలో నిమగమయ్యారు.

**- పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు : ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట కార్యదర్శి, కృష్ణమోహన్**

రాజ్యాంగ బద్ధంగా స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులను వాటికి కేటాయించకుండా.. ఇతర అవసరాలకు వినియోగించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నాయి. గత 7 నెలలుగా అనేక పర్యాయాలు మంత్రులు, అధికారులకు వినతిపత్రాలు అందజేశాం. అయినప్పటికీ స్పందన కనిపించలేదు. గత వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి నిధుల కొరత ఎదుర్కొన్నాం. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నిధుల కొరతతో పారిశుధ్య పనులు చేపట్టలేని పరిస్థితి అనేక పంచాయతీల్లో ఉంది. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. ఆర్థిక సంఘం నిధుల విషయంలో మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన పిల్లి కోటికి. శుభాకాంక్షలు తెలియపరిచిన చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు

అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పిల్లి కోటికి. శుభాకాంక్షలు తెలియపరిచిన చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొని మాట్లాడుతూ...

తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికి విలువ ఉంటుంది అనడానికి ఉదాహరణ పిల్లికోటికి వచ్చిన మంచి అవకాశం మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ బడుగు బలహీనవర్గాల వారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ ... చిలకలూరిపేట పట్టణ సిబిఎన్ ఆర్మీగా నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులుగా సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కష్టపడిన



వ్యక్తి పత్తిపాటితో నడుచుకుంటూ... టీడీపీ పార్టీలో ఎన్నో రకాల ఒడిదుడుకులు ఎదురైనా ప్రతిదీ ఎదుర్కొంటూ అందరి ఆశీస్సులు పొందుతూ ముందుకు సాగే యువ నాయకుడు మా పిల్లి కోటికి రానున్న రోజులు ఇంకా ఎంతో ఉన్న స్థాయి పదవులకు చేరుకోవాలని మనసారా కోరుకుంటూ.. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నియమించిన మాజీ



మంత్రివర్యులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు వారి కుటుంబ సభ్యులు వారికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ పిల్లికోటికి శుభాకాంక్షలు తెలియపరిచిన చిలకలూరిపేట టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకుల్లో తదితరులు పాల్గొన్నారు...

## సీతంపాలెంలో ఘనంగా పాండవుల పండుగ

అక్షర విజేత నక్కపల్లి :



శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో వర్షాలు కురవంగా మా ధరణి తల్లి ఒడిలో చక్కగా పంటలు పండంగా అని నినదిస్తూ అనకాపల్లి జిల్లా నక్కపల్లిమండలంలోని సీతంపాలెం గ్రామస్తులు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతోపాండవుల పండుగను ఘనంగా జరుపుకున్నారు.ప్రతీ ఏటా ఖరీఫ్ సీజన్ వర్షాలు కురవాలని కోరుతూ పాండవుల పండుగన జరుపుకోవడం ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ సాయంత్రం మహిళలు ఆ గ్రామంలో వున్న శ్రీ ఆంజనేయస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ముందుగా జలాభిషేకం చేశారు.అనంతరం అమ్మవారి ఆలయానికి ఆనుకుని వున్న పాండవుల విగ్రహాలకు కూడా జలాభిషేకం చేసి, పసుపు,కుంకుమలు, నైవేద్యాలు సమర్పించారు.ఈ మహోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగ అప్పలరాజు,
గొర్ల గోవింద్,ప్రసాదుల సత్యనారాయణ, ప్రసాదుల సింహాద్రి, బొట్టా నూకరాజు, గదుల శ్రీను,గొర్ల శ్రీను, బొట్టా కాసులు,కిల్లాడ కాసు,మేకల రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

**-అమావాస్య సందర్భంగా అన్నప్రసాదాన్ని స్వీకరించిన 2 వేల 5 వందల మంది భక్తులు**

**-జోరు వానలోనూ కొనసాగిన ధార్మిక సేవ**

అక్షర విజేత మంగళగిరి:

అమావాస్యను పురస్కరించుకుని శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు నేతృత్వంలో మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం మెట్ల మార్గం వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గురువారం జరిగిందిమంగళగిరి పవిత్ర పుణ్య క్షేత్రంలోని దేవాలయాల దర్శనార్థం విచ్చేసిన సుమారు 2 వేల 500 మంది భక్తులు ట్రస్ట్ ఆధ్వర్యంలో జోరు వానను సైతం లెక్కచేయకుండా ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని భక్తి భావంతో స్వీకరించారుఈ సందర్భంగా శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులతో గత 2 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రతి నెలా వచ్చే అమావాస్య సందర్భంగా తమ ట్రస్ట్ ద్వారా 40 మంది దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆధ్యాత్మిక భావంతో, ధార్మిక సేవలో భాగంగా ప్రతి నెలా అమావాస్య నేపథ్యంలో వ్యయ ప్రయాసలను అధిగమిస్తూ ఏర్పాటు చేస్తున్న అన్న ప్రసాద వితరణ





బృహత్తర కార్యక్రమానికి తమ ట్రస్ట్ సభ్యులు, దాతలు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారని వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, కర్నాటి శివ సత్యనారాయణ, పంచల శివన్నారాయణ, జనసేన నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుప్పాల కోటేశ్వరరావు, మారం మల్లికార్జునరావు, ఖగ్గా శ్రీను, నంద్యాల గోపాలకృష్ణ, రెడ్డి వీర రాఘవులు, కటారి విష్ణుమూర్తి, పందేటి శ్రీనివాసరావు, గండికోట అచ్చయ్య, ఆలూరి ఉమామహేశ్వరరావు, కోదాడ శ్రీనివాసరావు, భోజనపల్లి తాండవ, తాడిశెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు రెండు కళ్ళు.



అక్షరవిజేత,రామకుప్పం

రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి గత వైకాపా పాలనలో అట్టడుగు స్థాయికి చేరుకొని సామాన్య ప్రజానీకం తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారని అలాంటి ప్రజల అభిమానంతో అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం గత సంవత్సర కాలం నుండి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తన అపార పరిపాలన అనుభవంతో సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తు అభివృద్ధి సంక్షేమాన్ని తన రెండు కళ్ళలా చూస్తున్నారని రామకుప్పం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు అలివేలు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం రామకుప్పం మండల కేంద్రంలోని మోడరన్ కాలనీ యందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రజలు తమకు ఏ సమస్య వచ్చిన అధికారుల చుట్టూ కార్యాలు కార్యాలయాల్లో చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలో ఏర్పాటు చేసిన జననాయక కార్యక్రమంలో అర్జీ ద్వారా కానీ వాట్సాప్ ద్వారా తమ సమస్యలను తెలియజేస్తే వెంటనే అధికార యంత్రాంగం స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బూత్ కోఆర్డినేటర్స్ చలపతి నిస్సార్ చాంద్బాషా తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణమాసం తొలి రోజు శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. ఎన్. రామకృష్ణారెడ్డి. ఎన్. రాకేష్ రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం (ఉరుకుంద)
సహచర స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.తర్వాత అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలను కుటుంబసమేతంగా స్వీకరించిన తెదేపా ఇంచార్జ్.
హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసం ఎంతో విశిష్టమైనది..సుముహూర్తాలకు శ్రావ్యమైంది.మేఘ,వర్షం పరియమైనది,పుడమి తల్లికి పచ్చదనం నింపేది,శుభకరంగా నిలిచేదే ఈ మాసం శ్రావణమాసం ఈ నెలలో సుమారు 20 లక్షల మంది భక్తులు వస్తుంటారు కావున దర్శనం మరియు ప్రసాదం కౌంటర్ వద్ద క్యూ లైన్ ల కోసం బారికేడ్లను,మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశాం. టీడీపీ ఇంచార్జ్‌పై కార్యక్రమంలో ఈవో విజయరాజు, ప్రధాన అర్చకులు ఈరన్న స్వామి, అర్చకులు,చూడి సతీష్ నాయుడు, చూడి సురేష్ నాయుడు , ఎల్ ఎల్ సి చైర్మన్ టిప్పు సుల్తాన్,సొసైటీ చైర్మన్ వేంకటపతి రాజు,అడివప్ప గౌడ్,ఎరిగేరి రామలింగ,కౌతాళం గిరి, ముకన్నా, చిరంజీవి,ఎంపిటిసి పోతులయ్య,అయ్యప్ప,గట్టూరి ఈరన్న,సారాయి ఈరన్న,తాయప్ప,నర్సప్ప, మహాదేవనాయుడు,గట్టూరి ఉసెని,ఈరన్న నర్సయ్య,గంగాధర్,గోపాల్ మరియు టీడీపీ నాయకులు ప్రజప్రతినిధులు రాకేష్ రెడ్డి యూత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు కు చేయూత

అక్షర విజేత చిలకలూరిపేట
4800మంది విద్యార్థులు కు 3,63,000/-విలువ చేసే భోజన ప్లేట్స్ 2,50,000/-విలువ చేసే నోట్ పుస్తకాలు పంపిణీ తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికన్ చిగాగో వారి సహకారంతో విద్యార్థులు కు అందించిన చిలకలూరిపేట విద్య శాఖ అధికారి శ్రీనివాసరావు




చిలకలూరిపేట మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు కు చేకూరిన లబ్ది గంటసాల కరిముల్లా వారి సహకారంతో జరిగిన కార్యక్రమం

## ఆదర్శప్రాయుడు అయ్యంకి వెంకటరమణయ్య




అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : జాతీయ ఉద్యమంలో పాల్గొన్న దేశభక్తునిగా, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తునిగా, గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం కృషిచేసి అకుంఠిత దీక్షాపరునిగా, తరతరాలకు విజ్ఞానాన్ని అందించి గ్రంథాలయ పితామహునిగా పేరుగాంచిన అయ్యంకి వెంకటరమణయ్య అందరికీ ఆదర్శప్రాయుడని మర్రిపాడు గ్రంథాలయ అధికారి దివానపు నారాయణరావు పేర్కొన్నారు. మర్రిపాడు శాఖ గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య 135 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకోవడం జరి గింది. అనంతరం అయ్యంకి జీవిత విశేషాలను, గ్రంథాలయ స్థాపనలో ఆయన చేసిన కృషి సేవలను కొనియాడారు. నేడు మన తెలుగు రాష్ట్రాల్లో అనేకచోట్ల గ్రంథాలయాలు వెలసి సేవలు అందించడానికి ముఖ్య కారకులు మన అయ్యంకి వెంకటరమణయ్య ని తెలియజేశారు. ఆయన చేసిన సేవలను గుర్తించి 1972లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు తో గౌరవించిందని, తెలిపారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ వారు ప్రతి ఏటా వీరి జ్ఞాపకార్థం గ్రంథాలయ శాస్త్ర పరీక్షలో ఉత్తమ విద్యార్థికి స్వర్ణ పతకం, అయ్యంకి లైబ్రరీ కమిటీ వారు ఉత్తమ గ్రంథాలయ కార్యకర్తను సత్కరిస్తుంటారని తెలియజేశారు. గ్రంథాలయ విశారద, గ్రంథాలయ పితామహ, గ్రంథాల యోద్ధారక, సరస్వతి సామ్రాజ్య ప్రతిష్టాపనా చార్య, మొదలగు బిరుదులు కూడా పొందారని తెలిపారు. కార్యక్రమంలో మర్రిపాడు గ్రామస్తులు మద్ది పార్టీ శ్రీనివాసులు నాయుడు, గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు, స్థానిక బాలుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ రఫీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ అసిస్టెంట్ సునీల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## తుంగభద్ర నది ప్రవాహాన్ని పరిశీలించిన. ఎస్ ఐ. ఎల్.శివాంజల్

అక్షర విజేత మంత్రాలయం
ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వెనుక భాగంలో ఉన్న తుంగభద్ర నది ప్రవాహాన్ని మంత్రాలయం ఎస్సై ఎల్ .శివాంజిల్ గురువారం సాయంత్రం తన సిబ్బందితో పరిశీలించారు. గురువారం ఉదయం తుంగభద్ర డ్యామ్ నుండి ఐదు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుంది. తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదిలోకి భక్తులను అనుమతించదని తమ సిబ్బందికి, శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశించారు. అంతేకాకుండా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉన్న మైకుల ద్వారా భక్తులకు, గ్రామస్తులకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న మంత్రాలయం ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి



అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలాకుతున్న ఏం ఈ ఓ -1 ని సస్పెండ్ చేయాలి అని ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది లు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లేట్ పాఠశాలకు సరైన వసతులు లేక పోయిన విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఫీజు లే కాకుండా మిగతా యాక్టివిటీస్ పేరుతో మరియు బుక్స్ ఫీజ్ అని యూనిఫామ్ ఫీజు అని ఇతర ఫీజులతో కలిపి విద్యార్థుల తల్లి దండ్రులను పీడించడం జరుగుతుంది. అలాగే జీనియస్ గ్లోబల్ స్కూల్ లో ప్రభుత్వం నిబంధనలుకు వ్యతిరేకంగా నవోదయ, సైనిక్, గురుకుల కోచింగ్ సెంటర్ ను స్కూల్ లోనే నిర్వహిస్తు హాస్టల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కోచింగ్ సెంటర్ పేరిట పెద్ద ఎత్తున తల్లితండ్రులు నుంచి ఫీజ్లు వసూలు చేస్తున్న విద్య శాఖ అధికారి మాత్రం మాకు సంబంధం లేనట్టు వ్యవరిస్తున్నారు అని అలాగే విద్యార్థి సంఘాల తరుపున ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ప్రైవేట్ స్కూల్స్ కె మద్దత్తు ఇస్తున్నారు. కావున ఏం ఈ ఓ -1 పై సమగ్ర విచారణ జరిపించి విధులు నుంచి తొలగించాలి అని, స్లెట్ మరియు జీనియస్ గ్లోబల్ స్కూల్స్ యొక్క గుర్తింపు రద్దు చేయాలిఅని వారు అన్నారు లేనిపక్షం లో ఆర్ జె డి కి ఫిర్యాదు చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు నవీన్, నాయుడు తదితరులు పాల్గొన్నారు

## బంగారమ్మ పార్థీవ దేహానికి నివాళులర్పించి, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



అక్షర విజేత యడవల్లి
చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామ సీనియర్ నాయకులు ఆలా శేషయ్య సతీమణి బంగారమ్మ నిన్న స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థీవ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్
ఈ కార్యక్రమంలో వారి వెంట లివేజర్ల కోటేశ్వరరావు గాయాల నాగయ్య , కొమిరిశెట్టి శ్రీను , తోట పుల్లారావు , ముత్యాల వెంకయ్య , ముత్యాల రామారావు , మహంకాళి వెంకయ్య , మహంకాళి సుబ్బారావు లి తదితరులున్నారు.

## కర్నూలు జిల్లా ఎస్పీ. విక్రాంత్ పటేల్ చేతుల మీద ప్రశంసా పత్రమును తీసుకున్న మంత్రాలయం సిఐ. రామంజిల్



అక్షర విజేత మంత్రాలయం
ఈరోజు 24.07.2025 వ తేదీన కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించిన నేర సమీక్షా సమావేశం అనంతరం మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రామాంజులు గారు తేదీ : 18-07-2025 నాడు మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వెనుక తుంగ భద్రా నది లోకి , మాధవర గ్రామానికి చెందిన లచుమర్రి కొప్పురప్ప , వయసు 45 సంవత్సరాలు అను వ్యక్తి చనిపోవడానికి అని నదిలోకి దూకగా సమాచారం తెలుసుకున్న మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది ని అప్రమత్తం చేసి లచుమర్రి కొప్పురప్ప ప్రాణంకాపాడినందుకు గాను మరియు మంత్రాలయం కు వచ్చిన భక్తుల కోసం ఎలాంటి ఎలాంటి అసౌకర్యం ,ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసినందుకు గాను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంతి పాటిల్ ఐపీఎస్ గుర్తించి ప్రశంసా పత్రం ను ఇవ్వడమైనది.

## భవిత కేంద్రాన్ని తనిఖీ... జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ఉమా మహేశ్వరి.





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలంలో సమగ్ర శిక్ష కాకినాడ జిల్లా ఐ ఈ కోఆర్డినేర్ ఉమా మహేశ్వరి తుని భవిత కేంద్రమును సందర్శించడం జరిగింది. ఈ సందర్శన సమయంలో భవిత సెంటర్లో నిర్వహించే రికార్డులను పరిశీలించి రికార్డులన్నీ చాలా బాగున్నాయి అని సంతృప్తి వ్యక్తం చేశారు. మరియు పిల్లల తో ఇంట్రాక్ట్ అయ్యి పిల్లల యొక్క పర్ఫామెన్స్ ను పరిశీలించారు . సెంటర్ను మరింత అభివృద్ధి చేయవలసిందిగా ఐఆర్పీలకు సూచనలు ఇవ్వడం జరిగింది.

## సుపరిపాలనలో అన్ని శుభ ఘడియలు

### -చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్

అక్షరవిజేత,. లింగపాలెం :-
లింగపాలెం మండలంలోని, బోగోలు పుష్పలవారిగూడెం లో గురువారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని-ఇంటింటి కి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలనపై ప్రజల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను



అడిగి తెలుసుకున్నారుమీ సమస్య పరిష్కారానికి మీ ఇంటికి వచ్చాం ఎమ్మెల్యే
మీ సమస్యకు మేము పరిష్కారంగా మీ ఇంటికి వచ్చాం అంటూ, ప్రతి ఇంటికి వెళ్లి మన కూటమి ఏడాది పాలనలో అందిన సంక్షేమం అభివృద్ధి సంక్షేమలను మీ ఇంటిలోకి చేరాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ
మన అందరి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలనే.ఆలోచనతో పనిచేస్తున్నారని అందులో భాగంగానే సుపరిపాలన కార్యక్రమాలు నిర్వహించడం ప్రజల్లోకి మాలాంటి ఎమ్మెల్యేలు మీ ఇంటికి మీ దగ్గరికి రావడం పట్ల ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారుకాలానికి తగ్గట్టు వరుణుడు కూడా కరుణించి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూడడానికి పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయని అన్నారు, ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ఇంకా అందవలసిన పథకాలు త్వరలో అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు గత వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు భరించలేక తరిమేశారు ఎమ్మెల్యేగత ఐదేళ్లు వైసిపి స్కాముల ప్రభుత్వంగా దోపిడీ చేసి విధ్వంసం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## కోటనందూరు గ్రామ సెంటర్ నందు డ్రోన్ల సాయంతో పహారా నిర్వహించుట.....

### -కోటనందూరు ఎస్ఐ రామకృష్ణ.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ శ్రీ హరిరాజు పర్యవేక్షణలో, తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు మార్గదర్శనంలో, కోటనందూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి. రామకృష్ణ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో కోటనందూరు గ్రామ సెంటర్ నందు డ్రోన్ల సాయంతో పహారా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో: 1. ట్రాఫిక్ నియంత్రణ పై పర్యవేక్షణ నిర్వహించబడింది. 2. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులపై నిఘా పెట్టబడింది. 3. డ్రోన్ల సాయంతో కోటనందూరు శివారు ప్రాంతాలు పర్యవేక్షించబడ్డాయి. 4. విద్యార్థులు స్కూల్/కాలేజ్ వెళ్లే సమయాల్లో మరియు విడిచి వచ్చే సమయాల్లో వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నిఘా అమలు చేయబడింది.
కోటనందూరు పోలీస్ శాఖ ప్రజల సహకారంతో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు యువత భద్రత కోసం కట్టుబడి పనిచేస్తోంది. డ్రోన్ పహారాలు ఈ మేరకు సమర్థవంతంగా ఉపయోగపడుతున్నాయి



# యూరియా వాడకాన్ని తగ్గించాలి..

నానో ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి..

ఆమోదించిన ఎరువులు, పురుగు మందులు మాత్రమే విక్రయించాలి..లేనిపక్షంలో లైసెన్సులు రద్దు..

ఎరువుల సరఫరాపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి






అక్షరవిజేత., ఏలూరు:-
యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు దారిమళ్లిస్తే దుకాణా యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఎరువుల మ్యానిఫెక్చర్స్, హోల్ సేల్ , రిటైల్ డీలర్లు, వ్యవసాయ, సహకార, మార్క్ ఫెడ్ , డిసిఎంఎస్ తదితర అధికారులతో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అవసరమైనన్ని ఎరువులను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మేవారిపై, బ్లాక్ మార్కెట్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎరువుల దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు వ్యవసాయశాఖ అధికారులతో కూడిన బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అథరైజ్డ్ ఎరువులు, పురుగుమందులు కాకుండా నిషిద్ధ, అనాధికారి ఎరువులు, పురుగుమందులు దుకాణాల్లో నిల్వచేసేందుకు ఎంతమాత్రం వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాకు నిర్ధేశించిన ఎరువులను దారిమళ్లించేందుకు ఎంతమాత్రం వీలులేదని ఈవిషయంపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. రైతుల అవసరాలకు ఎరువులు విక్రయించే సమయంలో సంబంధిత పత్రాలు పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా విక్రయించాలన్నారు. ఎరువుల మూమెంట్ ప్లాన్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పరిమితికి మించి ఎరువుల వినియోగం వల్ల తలెత్తే సమస్యలపై రైతులకు అవగాహన పరచాలన్నారు. నానో ఎరువులతో సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులను చైతన్యపరిచి నానో ఎరువులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పెద్దఎత్తున డ్రోన్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వాటిని ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్ లో ఎరువుల కొరతలేకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించే సామాజిక బాధ్యత డీలర్లపై ఉందన్నారు. ఆక్వా కల్చర్ కు యూరియా తదితర ఎరువులు సరఫరా కాకుండా నియంత్రించాలన్నారు. రానున్న నవంబరు వరకు ఆయా మాసాలకు అనుగుణంగా ఎరువుల సరఫరాను చేసేందుకు అవసరమైన నెలవారీ ప్రణాళికను అమలు చేయాలన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందుల నిల్వలను తెలియజేసే రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. వాటిని మండల వ్యవసాయశాఖ అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఈక్రాఫ్ నమోదు, బయోమెట్రిక్ ఆదారంగా ఎరువులను రైతులకు అందించాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులు అందించాలన్నారు. సమావేశంలో ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారధి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, మార్క్ ఫెడ్ డిఎం ప్రసాద్ గుప్తా, డిసిఓ శ్రీనివాస్, పలువురు ఎరువుల మ్యానిఫెక్చర్స్, హోల్ సేల్ , రిటైల్ డీలర్లు, డిసిఎంఎస్, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కడప జిల్లా సమగ్రాభివృద్ధి కై సిపిఐ తీర్మాణం






అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బద్వేలు పట్టణంలో కడప జిల్లా 25వ మహాసభలు. అట్టహాసంగా జరిగి నేటితో ముగిసాయి. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ. కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్దిష్ట కాల వ్యవధి లో పూర్తి చేయాలని...ఏపీ 11సి భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ. ఉపాధి. అవకాశాలు కల్పించాలని. పెండింగ్ లో ఉన్న గాలేరు. నగరి. తెలుగుగంగ. రాజోలి. వెలుగొండ. 2వ.దశ పనులు పూర్తి చేయాలని. పంట కాలువల నిర్మాణానికి నిధులు - నికరజలాలు కేటాయించాలని. ప్రతి గ్రామానికి పట్టణానికి.. త్రాగునీరు... సాగునీరు... అందించాలని..శ్రీశైలం కనీసం నీటిమట్టం 854 అడుగులు అమలు చేయాలని...తెలుగుగంగ. సోమశిల. గండికోట. గాలేరు నగరి. ప్రాజెక్టుల పరిధిలోని నిర్వాసితులకు వెంటనే పరిహారం పునరావసం కల్పించి ఆదుకోవాలని. కడప నగరం ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలని. ప్రొద్దుటూరు. బద్వేలు. మైదుకూరు. ఎర్రగుంట్ల. జమ్మలమడుగు. పులివెందుల. పట్టణాలు యొక్క అభివృద్ధికై ప్రత్యేక నిధులు కేటాయించాలని. కడప - బెంగళూరు రైల్వే పనులు పూర్తి చేయాలని. మూతపడ్డ చెన్నూరు ఫ్యాక్టరీ ప్రొద్దుటూరు పాల కేంద్రం తెరిపించాలని. గ్రామాల్లో ఉన్న ప్రతి పేదవాడికి 3 సెంట్లు ఇంటి స్థలం. పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని. మహాసభలు లో తీర్మానించినట్లు ఆయన తెలిపారు.

**నూతన కమిటీ ఎన్నిక**

నూతన జిల్లా కార్యదర్శిగా గాలి చంద్ర.

కార్యవర్గ సభ్యులుగా బి. రామయ్య. ఎల్. నాగ సుబ్బారెడ్డి. పి. చంద్రశేఖర్. ఎన్.వెంకటశివ. పి. సుబ్బరాయుడు.

సి. సుబ్రహ్మణ్యం. వి. వీరశేఖర్ .ఎన్ .వి .సుబ్బారెడ్డి. జి .వేణుగోపాల్, విజయలక్ష్మి. పి. శ్రీరాములు. కే.సి.బాదల్లా. గంగా సురేష్. పి . బాలు. జి. మద్దిలేటి. శంకర్ నాయక్. వెంకటరాముడు . మరో 79 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రామయ్య. పి. చంద్రశేఖర్. ఎమ్ .వి. సుబ్బారెడ్డి. పి. బాలు, శంకర్ నాయక్. జిల్లా అధ్యక్షులు పి. ప్రభాకర్ . సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్. రూరల్ కార్యదర్శి ఎన్. ఇమ్మానుయేల్. బద్వేల్ పట్టణ సహాయ కార్యదర్శి పొంగూరు నాగరాజు. చేజర్ల రవి. ఓబుళపతి. నరసయ్య. తదితరులు పాల్గొన్నారు,

# వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

## -అభినందనలు తెలియజేసిన 3వ డివిజన్ వైఎస్ఆర్సిపి నేతలు..

అక్షరవిజేత,నెల్లూరు బ్యూరో : వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైఎస్ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నియమితులైన చంద్రశేఖర్ రెడ్డిని 3 వ డివిజన్ వైఎస్ఆర్సిపి నేతలు కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్..ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన సందర్భంగా.. వైఎస్ఆర్సిపి 3 వ డివిజన్ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 3 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు.. చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ రెడ్డికి.. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు మాల్. అదేవిదంగా భవిష్యత్తులో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అక్కల్ రెడ్డి కొండారెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## మహాకవి గుర్రం జాషువాకు ఘన నివాళులర్పించిన: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ



అక్షర విజేత నరసరావుపేట
మహాకవి గుర్రం జాషువా 54వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, నరసరావుపేట పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ సల్లగుల్ల సతీష్ మాదిగ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ, జాషువా తన కవిత్వం ద్వారా సమాజంలోని అసమానతలు, అంటరానితనంపై పోరాడారని, ఆయన రచనలు ఆనాటి సమాజానికి దిక్సూచిగా నిలిచాయని కొనియాడారు.జాషువా స్ఫూర్తితో దళిత వర్గాల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసల్లగుల్ల సతీష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

-చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు



అక్షర విజేత చిలకలూరిపేట
వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం గురించి ప్రతి ఒక్క పౌరుడు, అదేవిధంగా ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు గురువారం కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం వారు రూపొందించిన పోస్టర్లను కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం ఎంతో పటిష్టమైనదని అన్నారువినియోగదారుడు తను నష్టపోయినప్పుడు చాలా తక్కువ ఖర్చుతో వినియోగదారుల కోర్టు ద్వారా నష్టపరిహారం మరియు, మానసికమైన వ్యధకు కూడా పరిహారం పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు స్ట్రీట్ ఫుడ్ తినడం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. కల్తీ ఆహారం గురించి, తూకాలలో వ్యత్యాసాలు, తదితర అంశాలపై ఫోరం సభ్యులు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ఉన్నతాధికారులను సంప్రదించి విద్యార్థులకు ఈ చట్టం గురించి అవగాహన తరగతులు వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం వంటి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో సభ్యులు కేబి రోడ్ లోగల
పెట్రోల్ బంకు వద్ద ప్రజలకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 రత్నకళ, కన్స్యూమర్ రైట్ ప్రొటె క్షన్ ఫోరం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్, సిఆర్పిఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్,
ప్రధాన కార్యదర్శి రవి, నాయక్, కోశాధికారి బేబీ విక్రమ్, కార్యదర్శి గాలయ్య, సహాయ కార్యదర్శి పొన్నం శ్రీనివాసరావు
తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ యుగములో అధునాతన కెమెరాల పనితీరు పై ఫోటోగ్రాఫర్లకు వర్క్ షాప్.

రేపల్లె .
మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ ఇండియాలో అధునాతనమైన డిజిటల్ కెమెరాలపై ఫోటోగ్రాఫర్లకు నికాన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు వర్క్ షాప్ నిర్వహించారు. . స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో నికాన్ మెమోరియల్ డెమో వర్క్ షాప్ నిర్వహించారు. అధునాతన డిజిటల్ కెమెరాలలో స్లో మోషన్, కలర్స్, రివిల్యేషన్, తదితర అంశాలపై మాస్టర్ కె.వి శ్రావణ కుమార్ తెలియపరిచారు. అనంతరం కెమెరాల సేల్స్ స్టాల్ లో డిజిటల్ కెమెరాలను కొనుగోలు నిమిత్తం అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో నికాన్ ఏ ఎస్ ఎం రంజిత్ కుమార్, రేపల్లె ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు పందర బోయిన శ్రీనివాసరావు( గోపి), వద్దే రామచంద్ర ప్రభు, తోట శ్రీహరి, బత్తుల మలి, కర్ర రాజేష్, వాసు, మురళి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆరో వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేత..

రేపల్లె....
పట్నంలోని పెద కూరగాయల మార్కెట్ వెనుక గల కంపోస్టును తొలగించాలని కోరుతూ రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సాంబశివరావును కలిసి ఆదర్శ వేదిక ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ కిషోర్ బాబు మాట్లాడుతూ ఆరో వార్డులోని పటేల్ స్కూల్.. కుప్పం వారి వీధిలోని అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అన్నారు.. మురుగు పారుదల లేక వర్షం వచ్చిన సమయంలో మురుగునీరు వర్షపు నీరు కలిసి రోడ్లపై ప్రవేశిస్తూ మురుగు దుర్వాసన వ్యాపిస్తున్నదని దీనివలన ప్రజలు అసౌకర్యం అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని కిషోర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. తక్షణం ఈ ప్రాంతంలో ఉన్న కంపోస్టును తొలగించి మురుగు కాలువలను మెరుగుపరచాలని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదర్శ వేదిక ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వేదిక వై కిషోర్ బాబు.. సాయి కృష్ణమాచార్యులు కళ్యాణి దేవయాని కొడాలి ఆనందరావు.. శ్రావణ సంధ్య శివ పార్వతి అంజలి.. రత్నకుమారి సుచరిత మాధవి సరస్వతి సుజాత తదితరులు పాల్గొన్నారు..

